## సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసిన నియోజకవర్గ ప్రజలు

కుత్బుల్లాపూర్,నవంబర్19: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించడం మా ధ్యేయమని, త్వరలోనే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్‌లోని తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలను అందించారు. అనంతరం వివిధ కార్యకలాపాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానపత్రాలను అందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



ప్రజలతో మాట్లాడుతున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్,నవంబర్19: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వెలిబుచ్చారు. త్వరితగతిన పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### టీటీడీ ఎల్ఏసీ సభ్యుడిగా

## రంగు వెంకటేశ్‌గౌడ్ నియామకం

కుత్బుల్లాపూర్,నవంబర్19: తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ(ఎల్ఏసీ) సభ్యునిగా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన జర్నలిస్టు రంగు వెంకటేశ్‌గౌడ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అడ్వైజరీ కమిటీ చైర్మన్ రవిప్రసాద్ చేతుల మీదిగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో అందుకున్నారు. సనాతన ధర్మం కోసం, టీటీడి తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ముందుకు సాగుతానని, తన నియామకానికి కృషి చేసిన ఎల్ఏసీ చైర్మన్‌తో పాటు కమిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



చైర్మన్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకుంటున్న రంగు వెంకటేశ్‌గౌడ్

## కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం ఏర్పాటు



కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్,నవంబర్19: కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం కుత్బుల్లాపూర్ వేణుగోపాలస్వామి సమీపంలో ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ సలహాదారులుగా నల్ల లింగయ్యగౌడ్, కూన బైరాములు, కూన సుధాకర్‌గౌడ్, మద్దెల జయరాజ్‌గౌడ్, అధ్యక్షులుగా కూన రాజ్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా మద్దెల గణేశ్‌గౌడ్, నల్ల ప్రసాద్‌గౌడ్, బి.వ్యాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా కూన శ్రీనివాస్‌గౌడ్, బీసుపల్లి సందీప్‌గౌడ్, సహాయ కార్యదర్శులుగా మద్దెల జీతయ్యగౌడ్, కూన చెన్నయ్యగౌడ్, కూన శ్రావణ్‌గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బీఆర్‌ఎస్‌లో చేరికలు..ఏకగ్రీవ తీర్మానాలు

జీడిమెట్ల, నవంబర్ 19: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు నవీన్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ బీంరావు లతో పాటు 50 మంది యువకులు, మహిళలు ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు ఏకగ్రీవ తీర్మానపత్రం అందజేస్తున్న వెంకట సాయి హోమ్స్ సంక్షేమ సంఘం సభ్యులు



కుత్బుల్లాపూర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువాలను కప్పుతున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

- ఎమ్మెల్యేకు ఏకగ్రీవ మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం నిజాంపేట కార్పొరేషన్ పరిధి వెంకట సాయి హోమ్స్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభ్యర్థిత్వాన్నిబలపరుస్తూ ఏకగ్రీవ తీర్మాన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్ రాజు యాదవ్, కార్పొరేటర్ రాజేశ్వరి వెంగయ్య చౌదరి, సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి, వడ్ల నగేశ్ చారి పాల్గొన్నారు.

# విపక్షపార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు

- **ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్**

దుండిగల్,నవంబర్19: ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్న విపక్షపార్టీల మాటలను నమ్మిమోసపోద్దని ప్రభుత్వవిప్,ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ శాసనసభ్యులు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లల్లో వారు మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్‌తో కలిసి పర్యటించారు.సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఇప్పటికే నిజాంపేట్‌లోని అన్ని కాలనీలు, బస్తీలుల్లో మెరుగైన మౌలికవసతులు కల్పించామన్నారు. గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో వేలకోట్ల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, మరో సారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి కారుగుర్తుపై ఓటువేసి గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతాన్నారు. అనంతరం ఆయా డివిజన్‌లల్లో ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద సభలల్లో పాల్గొన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఈవీఎంలో మూడోనంబర్‌లో ఉన్న కారుగుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లోని బాలాజీహిల్స్ కాలనీ. ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2,3లల్లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభలో పాల్గొని స్థానికులతో మాట్లాడారు. అంతకుముందు వారు 12,13,15,16వ డివిజన్‌లల్లోఎమ్మెల్యే వివేకానంద్ పర్యటించారు. అనంతరం ఆయా డివిజన్‌లల్లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదసభలల్లో పాల్గొన్నారు. తనను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామినిచ్చారు.కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీఎస్పీ నేతలు

**అభివృద్ధిని కోరుకునే ప్రతిఒక్కరికి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానం..**

రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధిని కోరుకునే ప్రతిఒక్కరికి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానం ఉంటుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. చింతల్‌లోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఎస్పీసీనియర్ నాయకులు సీవీ, రత్నం, పార్టీ కార్యవర్గంసభ్యులు వనంరాజు, నాయకులు ఆజ్మీరజగన్‌నాయక్,సీహెచ్.వీరేంద్ర చారీ,మనోజ్‌కుమార్, చంద్రమౌళి, రాజేశ్, సల్మాన్‌రాజు, రాహుల్, శ్రీనివాసులు తదితరులు ఎంఎస్.వాసు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

- గాజులరామారం డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రషీద్‌బేగ్ ఆధ్వర్యంలో గౌస్,ఆజం,సోహైల్,రియాజుద్దీన్‌ఖాన్, సమీరుద్దీన్, సూరీ, సుస్తుం ఆలీ తదితరులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యేవివేకానంద్ కండువాకప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.
- కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నశ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వినోద్, శ్రీను, మణికంఠ, సత్తిపండు, కార్తీక్, నవీన్, హేమంత్,వంశీ, వెంకటేష్, తేజ, నరేశ్, దుర్గాప్రసాద్, శ్రీను(బేబి), ప్రతాప్, రవి తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు.



కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

**ఎమ్మెల్యేకు మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం..**

కాగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు మద్దుతుగా బీఆర్‌ఎస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నేతలు ఇంటింటి ప్రచారాన్ని మమ్మురంగా కొనసాగిస్తున్నారు. గాజులరామారం సర్కిల్, చింతల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ, చంద్రానగర్‌లో డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్‌రఫీ ఆధ్వర్యంలో ఇంటింటిప్రచారం నిర్వహించారు.

- చింతల్ డివిజన్ పరిధిలోని రోడామిస్త్రీనగర్ తమిల్ బస్తీలల్లో సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు మక్సూద్‌ఆలీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
- నిజాంపేట్ కార్పొరేషన్18వ డివిజన్ పరిధిలోని శ్రీహోమ్స్,నందనవనం కాలనీ తదితర కాలనీలల్లో స్థానిక కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దుతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. కారుగుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.



చింతల్ డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మహ్మద్‌రఫీ తదితరులు



తమిల్‌బస్తీలో ఇంటింటి ప్రచారంలో మహ్మద్‌మక్సూద్ అలీ